క్లుప్తంగా

కొడాలి నాని సంక్రాంతి శుభాకాంక్షలు



గుడివాడ టౌన్: గుడివాడ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మూడు రోజుల సంబరాలు ప్రజలు సంతోషంగా ఆనందాలతో ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు. తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతికరమైన ఈ పండుగ అందరి గృహాల్లో సంతోషాన్ని నింపాలని, పాడిపంటలతో నిండుగా ఉండాలని ఆకాంక్షించారు.

ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగికి ఎమ్మెల్యే నివాళి



తోట్లవల్లూరు: ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి దేవరపల్లి కోటేశ్వరరావు (84) మృతి బాధాకరమని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. దేవరపల్లిలో స్వగృహంలో కోటేశ్వరరావు శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ శనివారం సందర్శించి నివాళులర్పించారు. కుమారులు ఆనంద్‌కుమార్, జేమ్స్‌ను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, వైఎస్సార్ సీపీ నాయకుడు దేవరపల్లి చంద్రశేఖర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఘనంగా ధనుర్మాస పూజలు

పామర్రు: స్థానిక విష్ణాలయంలో రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం గోదాదేవి రంగనాథ స్వామివార్లకు విశేషంగా పంచామృతాలతో అభిషేకాలను చేశారు. భక్తులు అశోక్ శ్యామలా దంపతుల ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ కె. వెంకటరెడ్డి, భక్తులు బొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, వేణుగోపాల స్వామి, దేవి, సుశీల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి చర్యలు



మొవ్వ: మొవ్వ గ్రంథాలయ అభివృద్ధికి చర్యలు చేపడతామని కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ పేర్కొన్నారు. శనివారం మొవ్వ గ్రామంలోని తృతీయ శ్రేణి గ్రంథాలయ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు వేమూరి పరిశుద్ధరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రికార్డులను, పుస్తకాల స్టాక్‌లను పరిశీలించారు. గ్రంథాలయంలో సమస్యలను త్వరితి గతిన పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. మొవ్వ శాఖాగ్రంథాలయ అధికారిణి టి.కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల పంపిణీ



కై కలూరు: క్షత్రియ సేవా సమితి కై కలూరు ఆధ్వర్యంలో స్థానిక బృందావనం హాలులో 32 మంది విద్యార్థులకు శనివారం ఉపకార వేతనాలు అందజేశారు. ప్రముఖ వ్యాపారవేత్త నడింపల్లి మూర్తిరాజు, కార్తిక్ వర్మ రూ.లక్షా 60 వేలు, క్షత్రియ సేవా సమితి రూ.లక్షా 40 వేలు మొత్తం రూ.3 లక్షల నగదును అందించారు. క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు పేరిచర్ల రామరాజు మాట్లాడుతూ 2005 నుంచి ప్రతి ఏటా విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందజేస్తున్నామన్నారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సమితి గౌరవాధ్యక్షుడు జంపన రామలింగరాజు, సెక్రటరీ ఆర్‌వీఎస్.సూర్యనారాయణ (పడవల రాజు), ట్రెజరర్ దండు ప్రసాదరాజు, క్షత్రియ ప్రముఖులు నంబూరి వెంకటపతిరాజు, పాత్తూరి వెంకట నరసింహరాజు, ములగపాటి దుర్గరాజు పాల్గొన్నారు.

60 వసంతాల అపూర్వ సమ్మేళనం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్



పూర్వ విద్యార్థులు

- గురువులకు సన్మానం
- పాల్గొన్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. కోరుకొల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో 60 వసంతాల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1962–63 సంవత్సరం బ్యాచ్ నుంచి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల వరకు సుమారు 10 వేల మంది పాల్గొన్నారు. విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకుని సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థుల సందడితో గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది. చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. వేడుకకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. త్వరలోనే స్కూల్ ప్రహరీ సమస్య పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చన్నంశెట్టి కోదండరామయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు అంకెం నరసయ్య, కాన్వెంట్ కృష్ణ, దాసి ఏసుబాబు, చిన్న అప్పన్న, మెండ సురేష్‌బాబు, చన్నంశెటి శ్రీనివాసరావు, చన్నంశెట్టి జ్యోతి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండపం నిర్మాణ పనుల పరిశీలన

కలిదిండి: పాతాళ భోగేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ప్రాకార మండపం నిర్మాణ పనులు శివరాత్రికి ముందుగానే పూర్తిచేసి, తదుపరి ఆలయ నిర్మాణ పనులకు సమాయత్తం కావాలని, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఆలయ అభివృద్ధి, అర్థిక కమిటీలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డీఎన్నార్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన కార్యాచరణ ప్రజల్లోకి తీసుకువెళ్లవలసిందిగా కమిటీ సభ్యులకు తెలియజేశారు. భోగేశ్వరస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాకార మండప నిర్మాణ పనులను నాయకులతో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, కైకలూరు మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసీ గోదావరి సత్యనారాయణ, బ్రాహ్మణ సంఘం మద్దూరి శర్మ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు



డీఎస్పీ శ్రీకాంత్



మందపాడులో అవగాహన కల్పిస్తున్న టూటౌన్ సీఐ తులసీధర్, పోలీసులు

గుడివాడరూరల్: సంక్రాంతి పండుగను గుడివాడ సబ్‌డివిజన్‌లోని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పండుగను సంతోష కరమైన వాతావరణంలో ప్రజలు నిర్వహించుకోవాలన్నారు. సంక్రాంతి ముసుగులో జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గుడివాడ సబ్ డివిజన్‌లో ఎక్కడైనా జూదాలు నిర్వహిస్తే ఆయా ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

కోడిపందేలకు సిద్ధమవుతున్న బరులు

తోట్లవల్లూరు: పండుగను పురస్కరించుకుని కోడి పందేలు, జూదం నిర్వహణకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గరికపర్రు, తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం గ్రామాల్లో కోడిపందేల బరుల ఏర్పాటులో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. కోడిపందేలు, జూదం నిర్వహణకు పందెంరాయుళ్లు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కోడిపందేల నిరోధానికి పమిడిముక్కల సీఐ కిషోర్‌బాబు, ఎస్‌ఐ విశ్వనాథ్ తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

జూదాలు ఆడకుండా అవగాహన

గుడివాడరూరల్: జూద క్రీడలు వద్దు.. సంప్రదాయ క్రీడలు ముద్దు అనే నినాదంతో టూటౌన్ పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. పట్టణంలోని మందపాడు, పెద ఎరుకపాడు ప్రాంతాల్లో జూదాలు ఆడకుండా ఉండేందుకు టూటౌన్ సీఐ బి.తులసీధర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కోడిపందేలు, పేకాట, గుండాట తదితర జూద క్రీడలు ఆడటం చట్టరీత్యా నేరమని, అటువంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టూటౌన్ పోలీసులు, ప్రజలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

కోడి పందేల బరులు ధ్వంసం

భూషణగుళ్ళ(పెదపారుపూడి): సంక్రాంతి పండుగ పురస్కరించుని మండలంలోని భూషణగుళ్ళ, యలమర్రు గ్రామాల్లో కోడి పందేల కోసం ఏర్పాటు చేసిన బరులను ఎస్ఐ పల్లా నాగకళ్యాణి ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ధ్వంసం చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు కోడిపందేల నిర్వహణకు అనుమతులు లేవన్నారు. భూషణగుళ్ళ, యలమర్రు గ్రామాల్లో బరులు ఏర్పాటు చేసిన్నట్లు సమాచారం రాగా ట్రాక్టర్ సహాయంలో ధ్వంసం చేయించామన్నారు. మండలంలో జూదాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను సందర్శించిన న్యాయమూర్తులు



దేవస్థానంలో కృష్ణా జిల్లా జడ్జి అరుణ సారిక, కైకలూరు సీనియర్, జూనియర్ కోర్టుల జడ్జిలు

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ, కైకలూరు శ్యామలాంబ అమ్మవార్ల దేవాలయాలను కృష్ణా జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి అరుణ సారిక శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ఈవోలు కేవీ గోపాలరావు, వీఎన్‌కే శేఖర్ ఆలయ మర్యాదలతో వారిని సన్మానించారు. ఆటపాక పక్షుల కేంద్రంలో బోటు షికారు చేస్తూ పక్షుల అందాలను ఆస్వాదించారు. కైకలూరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి వీవీఎన్‌వీ.లక్ష్మి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు పి.గాయత్రి ఉన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి



వీహెచ్‌పీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనాథ్ తదితరులు

పామర్రు: సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలో విశ్వ హిందూ పరిషత్ కృషి చేస్తోందని విశ్వహిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ పేర్కొన్నారు. గ్రామంలోని శ్రీ వీరాంజనేయపురంలో విశ్వ హిందూ పరిషత్ పతాకాన్ని శనివారం ఎగుర వేశారు. నైతిక విలువల పెరగాలి అంటేఆధ్యాత్మిక భావాలు పెంపొందించాలని అన్నారు. కొండిపర్రు సిద్ధాంతి ఆరేపల్లి నాగరాజు, శ్రీదేవి దంపతుల ఆధ్వర్యంలో అయోధ్య రామాలయం అక్షింతలతో వీరాంజనేయపురం, కొండిపర్రు గ్రామాల్లో భారీ గ్రామోత్సవం నిర్వహించారు. ప్రతి ఇంటికి రామాలయం అక్షింతలు, ఫొటో, జెండా, డాలర్, హనుమాన్ చాలీసా పుస్తకాలు పంపిణీ చేశారు. విశ్వ హిందూ పరిషత్ పామర్రు మండల అధ్యక్షుడు అరిగెల బాలుడు, వీహెచ్‌పీ ప్రతినిధులు పొనుగుమాటి లక్ష్మణరావు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

మండల్లి: మండలంలోని భైరవపట్నం, ప్రత్తిపాడులో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. భైరవపట్నం సర్పంచ్ నాగేంద్రరావు, ఎంపీటీసీ ఎన్.కిరీటిరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు సమయమంతుల యేసుబాబు, ప్రోగ్రాం ఇన్‌చార్జి నాగరాజు, తహసీల్దార్ సీకే రాజ్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎ.ఆనంద్‌బాబు, ఏఓ జె.శ్రీనివాస్, కార్యదర్శి ప్రభాకరరావు, ప్రత్తిపాడులో ఉప సర్పంచ్, ఎంపీటీసీ పాల్గొన్నారు.

సందడిగా ముగ్గుల పోటీలు



పెదమద్దాలిలో ముగ్గుల పోటీల్లో మహిళలు



బహుమతి అందజేస్తున్న ఆర్డీఓ పద్మావతి



ఆకట్టుకున్న ముగ్గులు

పెదమద్దాలి(పామర్రు): గ్రామంలోని విష్ణాలయం ప్రాంగణంలో వేణుగోపాలస్వామి సన్నిధిలో ధనుర్మాసం సందర్భంగా డొక్కు కోటయ్య, సుబ్రమణ్యేశ్వర అభినందన ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్వామి కల్యాణం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు హనుమాన్‌చాలీసా, 9 గంటలకు గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు గాలి పటాల పోటీలు, కోలాటం, తదుపరి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు.

పోటీల్లో విజేతలకు బహుమతులు

గుడివాడ టౌన్: స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో శనివారం జరిగిన పలు పోటీల్లో విజేతలకు ఆర్డీఓ పి. పద్మావతి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేడియం ఆధ్వర్యంలో క్రీడలతో పాటు సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. 2024 సంక్రాంతి సంబరాల ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కబడ్డీ, ముగ్గుల పోటీలు, స్లో సైక్లింగ్, మ్యూజికల్ చైర్స్, గాలి పటాలు, స్కిప్పింగ్, తాడులాగుట, క్లాసికల్ డ్యాన్స్ తదితర పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, స్టేడియం కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శులు పాలేటి చంటి, పర్వతనేని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండ రామయ్య తొలుత పూజలు నిర్వహించగా అధ్యాపకులు, విద్యార్థులు, యాజమాన్యం ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. గంగిరెద్దుల ప్రదర్శన, రంగవల్లులు, కోలాటం, నృత్య ప్రదర్శనలతో పాటు సంప్రదాయ వంటకాలు, గొబ్బెమ్మలు, పట్టు పంచెలో గ్రామీణ సంప్రదాయాలు ప్రదర్శించిన యువత, గాలిపటాలు ఎగురవేసి సంబరాలు ఘనంగా ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు, డైరెక్టర్ బి.కల్యాణ్‌కుమార్, కల్చరల్ క్లబ్ ఇన్‌చార్జ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి వితరణ



గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లో భీమేశ్వరస్వామి దేవస్థానం 5వ అంతస్తు రాజగోపురం నిర్మాణానికి భక్తులు వితరణ అందజేశారు. వివరాలను ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం తెలిపారు. శనివారం ఆలయ కార్యాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరి రాంబాబుకు పట్టణానికి చెందిన జంగేటి మోహనరావు తన తండ్రి సన్యాసిరావు జ్ఞాపకార్థం రూ.10,116 విలువైన చెక్కును అందజేశారు.

17న బాలికల ఆడుదాం ఆంధ్రా క్రీడలు

మండవల్లి: మండలంలోని గ్రామాల్లో ఈ నెల 17, 18 తేదీల్లో బాలికలకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు నిర్వహిస్తున్నామని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎ.ఆనంద బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాకర్స్‌క్లబ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

గుడివాడ టౌన్: ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. స్థానిక ఏలూరు రోడ్‌లోని కృష్ణ మందిరంలో వాకర్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ మహిళా అధ్యక్షురాలు ఎం.ప్రభావతి, గవర్నర్ చిన్నం రామకృష్ణ నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. గౌరవ అధ్యక్షుడిగా ఎంఆర్ ప్రసాద్, అధ్యక్షుడిగా మెరుగుమాల శివరామకృష్ణ, ఉపాధ్యక్షులుగా పి.నాగబాబు, సీహెచ్ దుర్గా రామకృష్ణ, సీహెచ్ బ్రహ్మేశ్వరరావు, ఆర్.వేణుబాబు, ప్రధాన కార్యదర్శి కోనా రామారావు, కార్యదర్శులు ఎం.హనుమంతరావు, కె.సురేష్‌రాజా, కోశాధికారులు కె.రామకృష్ణ, ఎం. శ్రీనివాసరావు, పి.చంద్రశేఖర్, అదనపు కార్యదర్శులు, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈశ్వర వెంకటేశ్వరరావు, పూర్వ అధ్యక్షుడు అర్జా ప్రసాదు, కార్యదర్శి బ్రహ్మాజీ, కె. రామారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో బంగారు భవిష్యత్తు


హీరో సంపూర్ణేష్ బాబు



బాలికల విభాగంలో ప్రథమ బహుమతి అందుకుంటున్న తలగడదీవి క్రీడాకారులు

పెదపూడి(మొవ్వ): విద్యార్థులకు క్రీడలతో బంగారు భవిష్యత్తు ఉంటుందని సినీనటుడు, హీరో సంపూర్ణేష్ బాబు సూచించారు. పెదపూడి గ్రామంలోని జిమ్ గ్రౌండ్‌లో గొట్టిపాటి సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్–17 బాలబాలికల ఇన్విటేషన్ గ్రామీణ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు శనివారంతో ముగిశాయి. బాలుర విభాగంలో అవనిగడ్డ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించగా మొవ్వ జెడ్పీ హెచ్‌ఎస్‌విద్యార్థులు ద్వితీయ స్థానంలో, నాగయలంక జెడ్పీ హెచ్‌ఎస్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. బాలిక విభాగంలో తలగడదీవి, అవనిగడ్డ, మొవ్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినులు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి హీరో సంపూర్ణేష్ బాబు, పామర్రు సీఐ వి.సుభాకర్, కూచిపూడి ఎస్ఐ డీ సందీప్, గొట్టిపాటి సాయి ఫౌండేషన్ నిర్వాహకులు గొట్టిపాటి సాయి, శ్రవంతి క్రీడాకారులకు ప్రోత్సాహక ట్రోఫీ, నగదు బహుమతులను అందజేశారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



రోడ్డు విస్తరణ పనులపై చర్చిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కైకలూరు: చిన్న చెరువుగట్టు నుంచి వైఎస్సార్ నగర్ వరకు రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులు రూ.20 లక్షలు, జెడ్పీ నిధులు రూ.కోటితో వైఎస్సార్ నగర్‌వరకు రోడ్డు నిర్మాణం చేస్తామని పంచాయతీరాజ్ అధికారులు చెప్పారు. ఎంపీపీ అడవి కృష్ణ, నాయకులు నిమ్మల సాయి, తులసీ పూర్ణ, ఉండ్రమట్ల ఏసు పాల్గొన్నారు.

అన్నసమారాధనలో ఎమ్మెల్యే..

కైకలూరు: వేణుగోపాలస్వామి కల్యాణం సందర్భంగా ఆచవరం దేవాలయం వద్ద శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. సుమారు 10 వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యేడీఎన్నార్ స్వామిని దర్శించకుని పూజలు చేశారు. ఏటా కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న సభ్యులను అభినందించారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి గుడివాడ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది ఏమనగా... ఈ క్రింది షెడ్యూలులో చూపిన [illegible] సీతారామాంజనేయ శాస్త్రి గారి కుమారుడు [illegible] గారి స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేసుకుని [illegible] గారి కుమారుడు [illegible] గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించు కున్నాము. కావున సదరు వ్యవహారానికి సంబంధించి ఎవరికైనను ఎటువంటి అభ్యంతరాలు గానీ, జప్తులు, దావాలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదాలు ఉన్న యెడల నేటి నుండి 7 రోజులలోపు ఈక్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరాలకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూల్ : కృష్ణాజిల్లా, గుడివాడ సబ్‌రిజిష్ట్రారు వారి యిలాకా, గుడివాడ మున్సిపల్ ఏరియాలో చేరిన గుడివాడ గ్రామ రీ. సర్వే నెం. 88/2ఏ, 1ఏ రులో డోరు నెం. 4/22బి, 4/22–1, 2,3,4,5,6,7లుగా గల చ.గ. 638 లు దాఖలా ద.వే. నెం. 4350/2006రు నివేశన స్థలము, సదరు స్థలములో గల ఆర్.సి.సి. బిల్డింగ్‌నకు హద్దులు : **అయిటం–1 : తూర్పు :** 2,3 ప్రతులు స్థలం కొంతవరకు, 4వ ప్రతి స్థలం కొంతవరకు, **దక్షిణం :** [illegible] టు తిరువూరు రోడ్డు, **పడమర:** ఎమ్. కోటేశ్వరమ్మ, ఎస్. అప్పారావు గార్ల స్థలం, ఇల్లు, **ఉత్తరం:** సి.హెచ్. నాంచారయ్య గారి స్థలం. **అయిటం–2 : తూర్పు :** ఓ. [illegible] గారి స్థలం, **దక్షిణం :** 3,4 ప్రతుల స్థలం, **పడమర:** 1వ ప్రతి స్థలం, **ఉత్తరం:** సిహెచ్. నాంచారయ్య గారి స్థలం, **అయిటం–3 : తూర్పు :** ఓ. [illegible] గారి స్థలం, **దక్షిణం :** ఐ. వినాయక మాణిక్యాలరావు వగైరాల స్థలం, **పడమర:** 4వ ప్రతి స్థలం, **ఉత్తరం:** 2వ ప్రతి స్థలం, **అయిటం–4 : తూర్పు :** 3వ ప్రతి స్థలం కొంతవరకు, ఐ.వినాయక మాణిక్యాలరావు వగైరాల స్థలం కొంతవరకు, **దక్షిణం :** [illegible] టు తిరువూరు రోడ్డు, **పడమర:** 1వ ప్రతి స్థలం, **ఉత్తరం:** 2వ ప్రతి స్థలం.

[illegible] రాంబాబు, న్యాయవాది, మెయిన్‌రోడ్, ఉయ్యూరు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి గుడివాడ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది ఏమనగా.. ఈ క్రింది షెడ్యూలులో చూపిన [illegible] గారి భార్య [illegible] లక్ష్మి గారి స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేసుకుని [illegible] వెంకట్రావు గారి కుమారుడు [illegible] గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నాము. కావున సదరు వ్యవహారానికి సంబంధించి ఎవరికైనను ఏటువంటి అభ్యంతరాలు గానీ, జప్తులు, దావాలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదాలు ఉన్న యెడల నేటి నుండి 7 రోజులలోపు ఈక్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరాలకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూల్ : కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిష్ట్రారు వారి యిలాకా, గుడివాడ మున్సిపల్ ఏరియాలో చేరిన నాగవరప్పాడు రీ. సర్వే నెం. 195/2బిలో చ.గ. 182లు దాఖలా ద.వే. నెం. 4558/2019రు దాఖలా నివేశన స్థలము, సదరు స్థలములో గల ఆర్.సి.సి. బిల్డింగ్‌నకు హద్దులు. **తూర్పు :** జాయింటు నడవదారి ఆస్తి, **దక్షిణం :** రోడ్డు, **పడమర:** ఎన్.సరస్వతమ్మ గారి ఆస్తి, **ఉత్తరం:** మా తాలూకు మిగిలిన స్థలం.

[illegible] రాంబాబు, న్యాయవాది, మెయిన్‌రోడ్, ఉయ్యూరు.